క్లుప్తంగా

మాతృభాష ఉద్యమంలో భాగస్వామ్యం కావాలి

వెల్గటూర్: మాతృభాష ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని డీఈవో రాము అన్నారు. మండలకేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ఉన్నత స్థాయి తెలుగు ఉపాధ్యాయుల సముదాయ సమావేశాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులను మాతృభాషలో ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న డిజిటల్ బోధనపై సరైన ప్రచారం లేక పాఠశాలలు నిరాదరణకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. వెల్గటూర్, గొల్లపల్లి ఎంఈవోలు ప్రభాకర్, రాజన్న, కాంప్లెక్స్ హెచ్‌ఎం నందయ్య, తెలుగు డీఆర్పీ వేణుగోపాల్, జబ్జెక్ట్ ఆర్పీ చంద్రశేఖర్, సీఆర్పీ వెంకటేష్, వెల్గటూర్, ఎండపల్లి, గొల్లపల్లి మండలాల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐక్యతతో ముందుకు సాగాలి

సారంగాపూర్: యాదవులు ఐక్యతతో ముందుకు సాగాలని యాదవ సంఘం అడహక్ సంఘం జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేశ్‌యాదవ్ అన్నారు. గురువారం లచ్చక్కపేట, నాగునూర్ గ్రామాల్లో యాదవ సంఘాలతో నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడారు. నాయకులు పాల్గొన్నారు.

వంతెన పనులు ప్రారంభం

రాయికల్: మూటపల్లిలో వరద ఉధృతికి దెబ్బతిన్న తాళ్ల ఒర్రె వంతెన కల్వర్టు మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామ నాయకులు బెక్కం తిరుపతి, మండ రమేశ్, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, నారాయణ, రమణ, లింగారెడ్డి, రాజిరెడ్డి, దేవయ్య, నజీర్ పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిరండి

కథలాపూర్: ఈనెల 15న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బీసీ రిజర్వేషన్ బహిరంగ సభకు కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో తరలిరావాలని మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు గురువారం కోరారు. బీసీల రిజర్వేషన్ 42 శాతం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. వారికి మద్దతుగా ప్రజలు సభకు రావాలని అన్నారు.

బీమా చెక్కు అందజేత

రాయికల్: ఉప్పుమడుగు గ్రామానికి చెందిన పల్లెపు భాగ్య, రామాజీపేట గ్రామానికి చెందిన తాళ్ల రాములు ఇటీవల మృతిచెందగా.. పట్టణంలోని కేడీసీసీ బ్యాంక్‌లో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం కింద ఒక్కొక్కరికి రూ.2లక్షల చెక్కును గురువారం కుటుంబ సభ్యులకు బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ అందజేశారు.

బాల మేధ టాలెంట్ టెస్ట్

కథలాపూర్: చింతకుంట, భూషణరావుపేట, కథలాపూర్, దూలూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బాల మేధ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎడ్యూమార్గం ఫౌండేషన్ ద్వారా బహుమతులందించారు. ఎంఈవో శ్రీనివాస్, హెచ్‌ఎంలు రాజయ్య, రవి, కృష్ణారావు, బాలకిషన్, సీఆర్‌పీలు రాజేందర్, గణేశ్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల డ్రగిస్ట్, కెమిస్ట్రీ కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మామిడిపల్లి రాజలింగం, ప్రధాన కార్యదర్శిగా కనకం, కోశాధికారిగా ఎర్ర శ్రీహరి, ఉపాధ్యక్షుడిగా చెట్ల శేఖర్ ఎన్నికయ్యారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా మహేశ్

రాయికల్: ఒడ్డెలింగాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడిగా నాగుల మహేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా అనుపురం కిశోర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బండారి రమేశ్‌గౌడ్, కోశాధికారిగా బండారి సాయిరాజ్, కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, నాగుల రమేశ్‌గౌడ్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎల్‌వోసీ అందజేత

కోరుట్ల: 16వ వార్డుకు చెందిన బయనగిరి రాములు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చికిత్స కోసం రూ.6లక్షల వరకు ఖర్చవుతాయని వైద్యులు చెప్పారు. స్థానిక మాజీ కౌన్సిలర్ బలిజ పద్మారాజరెడ్డి ఈ విషయం కోరుట్ల కాంగ్రెస్ సెగ్మెంట్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లారు. రూ.2లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించి రాములుకు గురువారం అందజేశారు.

విమర్శలు హాస్యాస్పదం

మేడిపల్లి: ప్రత్యక్ష ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా కూడా గెలిచే సత్తా లేని కాంగ్రెస్ నాయకుడు బీఆర్‌ఎస్ వేములవాడ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావుపై విమర్శలు చేస్తే హాస్యాస్పదంగా ఉందని బీఆర్‌ఎస్ భీమారం మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి అన్నారు. భీమారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

కథలాపూర్‌లో వర్షం

కథలాపూర్: మండలంలోని గ్రామాల్లో గురువారం వర్షం కురిసింది. రోడ్లు జలమయమయ్యాయి. మట్టి రోడ్లు బురదమయంగా మారడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడ్డారు.

వసతులేవి..?

- కొత్త భవనానికి రూ.1.15కోట్లు వెచ్చించినా అసంపూర్తి నిర్మాణం
- అన్ని శాఖల అధికారులకూ ఒకే గది
- విన్నపాలు చెప్పేందుకు ప్రజలకు తప్పని తిప్పలు
- మండల పరిషత్ కార్యాలయానిది ఈ దుస్థితి



కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయం



మొదటి అంతస్తులో అసంపూర్తి నిర్మాణం

కథలాపూర్: మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని 2016లో రూ.కోటి వెచ్చించి అసంపూర్తిగా నిర్మించగా.. ఆరేళ్లుగా అరకొర వసతుల మధ్య విధులు నిర్వర్తించాల్సి వస్తోందని అధికారులు, సిబ్బంది వాపోతున్నారు. 2019లో కొత్త మండల పరిషత్ కార్యాలయ భవనం పనులు అసంపూర్తిగా ఉన్నప్పుడే ప్రారంభించారు. కొత్త భవనంలో అధికారులు, సిబ్బందికి సరిపడేలా వసతుల్లేక ఇబ్బంది పడుతున్నారు. అధికారులకు సమస్యలపై విన్నవించుకునేందుకు వచ్చిన ప్రజలకు సైతం వసతుల్లేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరు చేసి పూర్తిస్థాయిలో గదులు, వసతులు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రూ.60లక్షలు వెచ్చిస్తేనే..

మండల పరిషత్ కార్యాలయానికి మొదటగా రూ.కోటి మంజూరయ్యాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో మాత్రమే గదుల నిర్మాణం పూర్తి చేశారు. మొదటి అంతస్తులో స్లాబ్, రెండో అంతస్తులో స్లాబ్ నిర్మించి నిధులు సరిపోవని అసంపూర్తిగా వదిలేశారు. గెస్ట్ హౌస్ కోసం అదనంగా రూ.15లక్షలు మంజూరు కావడంతో.. రెండో అంతస్తులో గెస్ట్‌హౌస్ నిర్మించారు. మొదటి అంతస్తును అసంపూర్తిగా వదిలేశారు. మరో రూ.60లక్షలు మంజూరైతే పనులు పూర్తవుతాయని అధికారులు పేర్కొంటున్నారు. వారానికోసారి పంచాయతీ కార్యదర్శులతో సమావేశం, 3 నెలలకోసారి గ్రామ ప్రత్యేకాధికారులతో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడానికి మొదటి అంతస్తులో తాత్కాలికంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వసతుల్లేక సమావేశం సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించే ఇంజనీరింగ్ అధికారులకు ప్రత్యేకంగా గదులు లేకపోవడంతో.. వివిధ పనుల కోసం వచ్చిన నాయకులు, ప్రజలు ఫోన్‌లో సంప్రదించి గ్రామాలకు వారి కోసం వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు.

అరకొర వసతులతో..



గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర మండల పరిషత్ కార్యాలయమని అందరికీ తెలుసు. అలాంటి కార్యాలయంలో అరకొర వసతులుండడం సరికాదు. పనుల కోసం ప్రజలు వస్తే.. వారికి మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది. అధికారులకే గదుల్లేక నెట్టుకు రావడం దారుణం. – పిడుగు ఆనంద్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధి, బొమ్మెన

గదులు నిర్మించాలి



మండల పరిషత్ కార్యాలయానికి 19 గ్రామాల నుంచి ప్రజలు సమస్యలు విన్నవించుకోవడానికి వస్తుంటారు. నాణ్యత లేని పనుల వల్ల టైల్స్ పగిలి కార్యాలయానికి వస్తున్న ప్రజల కాళ్లకు గుచ్చి గాయాలవుతున్నాయి. అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి గదులు నిర్మించాలి. – అల్లె రాందాస్, సిరికొండ

ప్రతిపాదనలు పంపించాం



కార్యాలయ భవనం కోసం అప్పట్లో రూ.1.15కోట్లు మంజూరు కావడంతో ఆ నిధులతో కాంట్రాక్టర్ పనులు చేశారు. భవనం పూర్తి చేయడానికి రూ.60లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి అప్పట్లోనే ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరు కాగానే పనులు చేయిస్తాం. – జగదీశ్వర్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ, కథలాపూర్

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



సిరిపూర్‌లో మాట్లాడుతున్న జువ్వాడి నర్సింగరావు

మల్లాపూర్: అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం సిరిపూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలతతో కలిసి ప్రారంభించారు. పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేయడంతోపాటు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నల్ల శ్రీనివాస్, నాయకులు బద్దం శేఖర్‌రెడ్డి, సోమ నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు అండగా నిలుస్తుందని జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం మెట్‌పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 13 మందికి రూ.3.75లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దుదిగాం గంగాధర్, దేవేందర్, పోనకంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు చేయించండి



జీవన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న చల్‌గల్ గ్రామస్తులు

జగిత్యాలటౌన్: ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామంలోని రామాలయం వైపు వెళ్లే దారి పూర్తిగా చెడిపోయిందని, ఆ దారికి మరమ్మతు చేయించేందుకు సహకరించాలని చల్‌గల్ గ్రామస్తులు మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరారు. పట్టణంలోని జీవన్‌రెడ్డి నివాసం ఇందిరాభవన్‌లో గురువారం జీవన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

గౌడసెట్టి కులాభివృద్ధికి సహకరించండి

సారంగాపూర్: గౌడసెట్టి కులాభివృద్ధికి సహకరించాలని ఆ కుల రాష్ట్ర అధ్యక్షుడు గౌరశెట్టి రాజన్న గురువారం జీవన్‌రెడ్డికి విన్నవించారు. మండలంలోని రేచపల్లికి చెందిన ఈయన సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సంఘం అభివృద్ధికి ప్రభుత్వం సహకరించేలా చూడాలని కోరారు.

ఎరువుల విక్రయాల్లో నిబంధనలు పాటించాలి



ఇబ్రహీంపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తనిఖీ చేస్తున్న ఏడీఏ రమేశ్

ఇబ్రహీంపట్నం: ఎరువుల విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఏడీఏ రమేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంతోపాటు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల అమ్మకాలను ఈపాస్ ద్వారానే చేపట్టాలని తెలిపారు. రికార్డుల్లో అమ్మకాలకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, లేకుంటే ఫర్టిలైజర్ లైసెన్సులను రద్దు చేస్తామన్నారు. మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్, ఏఈవో వినోద్, సొసైటీ సీఈవో మంత్రి సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు



మాట్లాడుతున్న సీఐ సుధాకర్

జగిత్యాలక్రైం: రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ అన్నారు. కల్లెడ గ్రామంలో ఇటీవల జరిగిన కుల బహిష్కరణ సంఘటనను ఉద్దేశించి సామాజిక అంశాలు, పౌర హక్కులు, పోలీసు చట్టాలపై గురువారం గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రూరల్ ఎస్సై సధాకర్, రూరల్ తహసీల్దార్ వరందన్, ఆర్‌ఐలు భూమయ్య, శంషోద్దీన్ పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిస కావొద్దు



అవగాహన కల్పిస్తున్న మండల వైద్యాధికారి, ఏఎస్సై

మల్లాపూర్: యువత, విద్యార్థులు చిన్న వయసులోనే వ్యసనాలకు బానిసగా మారి చెడుదారి పట్టొద్దని మండల వైద్యాధికారి డాక్టర్ వాహిని, ఏఎస్సై ప్రకాశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, షీ టీమ్స్, సైబర్ క్రైమ్స్, డయల్ 100పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ, అధ్యాపక బృందం నంచర్ల రాజేశ్, మహేశ్, సంతోష్, శ్రీనివాస్, నరేశ్, రాజేందర్, రజిత, రాజ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న గోపిక

వెల్గటూర్: మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక భూమిపూజ చేశారు. కుమ్మరిపల్లి మోడల్ స్కూల్‌లో కిచెన్ షెడ్ నిర్మాణానికి, సంకెనపల్లిలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఎంపీడీవో కృపాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ తిరుపతి, నాయకులు మురళి, రమేశ్, సందీప్, ఉదయ్, శ్రీకాంత్, తిరుపతి పాల్గొన్నారు.

శిక్షణలో నైపుణ్యం సాధించాలి

జగిత్యాల: మహిళలు వృత్తి విద్య శిక్షణలో నైపుణ్యం సాధించాలని మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అన్నారు. గురువారం మహిళాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్నత విద్య, వృత్తి కార్యక్రమంపై జిల్లా కేంద్రంలోని దీన్‌దయాళ్ యువజన సెంటర్‌లో అవగాహన కల్పించారు. సభ్యులు గౌతమి, అటుకుల జాన్సన్, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య

జగిత్యాలక్రైం: జగిత్యాల అర్బన్ మండలం ధరూర్‌కు చెందిన బాలె దివ్య(28) మతిస్థిమితం సరిగా లేక గురువారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. దివ్యకు మతిస్థిమితం ఉండడం లేదు. కుటుంబ సభ్యులు ఆస్పత్రుల్లో చికిత్స చేయించినా నయం కాలేదు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి సమీపంలో ఉన్న బావిలో దూకింది. దివ్య తండ్రి లక్ష్మీరాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

బుగ్గారం: పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు స్థానిక పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. గురువారం సాయంత్రం బుగ్గారం శివారులో కొందరు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఎస్సై సతీశ్ ఆధ్వర్యంలో దాడి చేశారు. ఆరుగురు నిందితుల నుంచి రూ.5,640 స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ముగ్గురు..

మల్లాపూర్: చిట్టాపూర్ శివారులో గురువారం సాయంత్రం ముగ్గురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. కొంతమంది పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి బైక్, 2 మొబైల్ ఫోన్లు, రూ.34,940 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక సాయం

మల్లాపూర్: వేంపల్లిలో గల్ఫ్ బాధిత కుటుంబానికి గురువారం వీవీరావుపేట గల్ఫ్ సంఘం ఆధ్వర్యంలో రూ.57వేల ఆర్థిక సాయాన్ని అందించారు. వారు మాట్లాడుతూ.. గల్ఫ్ బాధిత కుటుంబాలు, నిరుపేదలకు గల్ఫ్ కార్మిక సంఘాల తరఫున అండగా నిలుస్తామన్నారు. వేంపల్లి గ్రామానికి చెందిన కండెల గంగాధర్ గల్ఫ్ దేశానికి వలస వెళ్లి వచ్చినా ఆర్థిక సమస్యలు తీరలేదని వాపోయారు. గంగాధర్ భార్య అంజలి క్యాన్సర్ బారిన పడగా.. రూ.లక్షలు ఖర్చు చేసి ఆసుపత్రుల్లో చికిత్స అందించినా అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమన్నారు. వీవీరావుపేట గల్ఫ్ సంఘం నిర్వాహకులు, సామాజిక కార్యకర్తలు పెనుకుల అశోక్, నలిమెల ప్రసాద్, అరెల్లి మహేశ్, బాలసాని లక్ష్మీనారాయణగౌడ్, పోతు రఘు, గుగ్లావత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీపై బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

మెట్‌పల్లి: ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ విషయంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు చిత్తశుద్ధి లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరిబాబు అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫ్యాక్టరీ మూతతో వందలాది కార్మికుల కుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చేత కాకుంటే దానిని తెరిపించే బాధ్యత ఎంపీ అర్వింద్ తీసుకుంటారని పేర్కొన్నారు. వడ్డెపల్లి శ్రీనివాస్, ఏలేటి నరేందర్‌రెడ్డి, గుంటుక సదాశివ్ తదితరులున్నారు.

చెరుకు ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

మెట్‌పల్లి: వచ్చే క్రషింగ్ సీజన్ లోపు ప్రభుత్వం ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని పలు పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం చక్కెర ఫ్యాక్టరీపై చర్చించడానికి అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పునరుద్ధరణ కోసం చేపట్టాలిస్న చర్యలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఫ్యాక్టరీ పరిధిలోని అన్ని గ్రామాల్లో రైతులను కలిసి చెరుకు పంటను సాగు చేసేలా వారిని ప్రోత్సహించడంతోపాటు చెరుకు రైతు సంఘాలను ఏర్పాటు చేస్తామన్నారు. నాయకులు రాజేందర్‌కుమార్, మోహన్‌రెడ్డి, మామిడి నారాయణరెడ్డి, గోరుమంతుల ప్రవీణ్, చెన్నమనేని శ్రీనివాస్‌రావు, దారిశెట్టి రాజేశ్ తదితరులున్నారు.

రేపటి నుంచి క్రీడలు ప్రారంభం

ధర్మపురి: ధర్మపురిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 13 నుంచి 14 వరకు బ్లాక్ లెవల్ క్రీడలు నిర్వహిస్తారు. నెహ్రూ యువ కేంద్రం మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, రన్నింగ్, షార్ట్‌పుట్, చెస్ తదితర క్రీడలు నిర్వహిస్తారు.



పెగడపల్లి: మండల కేంద్రంలోని ఏఎంసీ ఆవరణలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. ప్రతీ ఏటా 2 పంటల ధాన్యం సేకరణకు ఇక్కడ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. సేకరించిన ధాన్యం బస్తాలను లారీలో లోడ్ చేస్తుండగా.. ఆదమరిస్తే తీగల వల్ల పెద్ద ప్రమాదం జరిగే అవకాశముందని రైతులు వాపోతున్నారు. వెంటనే ట్రాన్స్‌కో అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకముందే తీగలను సవరించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వెంకట్‌రెడ్డి, ఏఈ, ట్రాన్స్‌కో, పెగడపల్లి, సెల్ నం.: 8712486291

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫోటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ఫొటో ఎక్స్‌పోను విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

గొల్లపల్లి: హైదరాబాద్‌లో సెప్టెంబర్ 19, 20, 21ల్లో జరిగే ఫొటో ఎక్స్‌పో విజయవంతం చేయాలని ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర నాయకులు కస్తూరి రాకేశ్‌కుమార్, వేముల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కస్తూరి శ్యాంసుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొడ్డండ్ల శ్రీనివాస్, పానగంటి రాజారత్నం, సజ్జనపు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన తప్పనిసరి



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్య బృందం

జగిత్యాల: సీపీఆర్‌పై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ కుమార్ అన్నారు. గురువారం ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాలలో ఐఎంఏ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఐఎంఏ అధ్యక్షుడు హేమంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు సామాజిక సేవలో ఉంటూ గుండె జబ్బుల నివారణకు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఐఎంఏ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు శ్రీనివాస్, సాయిమధుకర్, సురేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

గొల్లపల్లి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సత్తా చాటాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ అన్నారు. గురువారం గోవింద్‌పల్లి గ్రామంలో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. పీఏసీఎస్ చైర్మన్ గందే మాధవరావు, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, ఆవుల సత్యం, గంగారెడ్డి, కంపెల్లి హన్మాండ్లు, ఒరుగంటి అశోక్‌రావు, కిషన్, చెవుల రవీందర్, కనుకూట్ల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న గంగాధర్

జగిత్యాల: జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అడ్లగట్ట గంగాధర్‌కు జాతీయస్థాయిలో అరుదైన పురస్కారం లభించింది. గంగాధర్ తన వినూత్న బోధనల ద్వారా అతను రూపొందించిన అంగులియ అబాకస్ 2.0 విధానం, అబాకస్ స్పీడ్ కాలుక్యులేషన్స్‌లో నూతన ఒరవడి సృష్టించారు. వేలాది మంది విద్యార్థులు అత్యంత వేగంగా లెక్కలు చేసేలా బోధించారు. గణితం భయాన్ని విద్యార్థుల్లో తొలగించడమే కాకుండా అద్భుత స్థాయిలో ఫలితాలు సాధించారు. గంగాధర్‌ను గుర్తించిన రోబో స్కూల్స్ చాంప్స్ ఫీచర్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక ఇండియన్ స్కూల్ అవార్డ్స్ ఫంక్షన్‌లో ఇతనికి పురస్కారం అందజేశారు. ఈయన అవార్డు అందుకోవడంపై ఉపాధ్యాయ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



సైకిళ్లు అందిస్తున్న నాయకులు, అధికారులు

మల్యాల: పీఎం మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ జన్మదినం సందర్భంగా గురువారం మల్యాలలో పదోతరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ.. బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుంచి సేకరించిన నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి అందజేయడాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షిస్తున్నారన్నారు. ఎంఈవో జయసింహ, ఎంపీవో ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ రమేశ్, నాయకులు రవి, ప్రసాద్, వెంకటస్వామి, రాములు, గోవర్ధన్, లత, రమ, శ్రీనివాస్, చక్రంగౌడ్, గంగాధర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ సర్వే ప్రారంభం



సర్వే నిర్వహిస్తున్న విస్తర్ణాధికారి

సారంగాపూర్: మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ పంటల సాగు సర్వేను గురువారం ప్రారంభించారు. రైతు సాగు చేసిన పంట వద్ద ఏ పంట సాగు చేసారు, ఆ భూమి సర్వే నంబర్, సబ్ డివిజన్ నంబర్‌వారీగా పంటల సర్వే చేపట్టారు. ఇప్పటివరకు 2వేల ఎకరాల్లో సర్వే పూర్తయినట్లు తెలిపారు. వ్యవసాయాధికారి ప్రదీప్‌రెడ్డి, విస్తర్ణాధికారులు వెంకటేశ్, ఆంజనేయులు ఉన్నారు.